**అరుణోదయ నాగన్న ఇక లేరు**

**అనారోగ్యంతో బాధపడుతూ మృతి**

2లో





Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026 మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 200
సంచిక : 300
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం, జులై 04, 2026


# ఖమ్మంలో గుర్తింపు లేని 400 స్కూళ్లు

## ప్రైవేట్ పాఠశాలల మాయాజాలం

**-పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలపై ఆరోపణలు**

**-కమిషన్లు, జీఎస్టీ బిల్లుల గోల్మాల్**

**టిమీడియా, జులై3ఖమ్మం:** జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి విక్రయాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. పాఠశాల యాజమాన్యాలు కొంతమంది బుక్ స్టాళ్లతో ఒప్పందాలు కుదుర్చుకుని, విద్యార్థులు తప్పనిసరిగా అక్కడి నుంచే పుస్తకాలు కొనుగోలు చేయాల్సిందిగా సూచిస్తున్నరు.మార్కెట్లో తక్కువ ధరలకు లభించే పుస్తకాలను ప్రత్యేక పేర్లతో అధిక ధరలకు విక్రయిస్తున్నా రు , ఈ వ్యవహారంలో కమిషన్ లావాదేవీలు జరుగుతున్నాయి . యూనిఫాంలు, బెల్టులు, షఉస్ వంటి వస్తువులను కూడా నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. యూనిఫాం: స్కూల్ స్టోర్‌లోనే కొనాలిలేకపోతే పిల్లాడిని క్లాస్‌లోకి రానివ్వరు . అదేవిధంగా, కొన్నిచోట్ల జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా సాధారణ రసీదులు మాత్రమే ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై వాణిజ్య పన్నుల శాఖ విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఖమ్మం జిల్లా లో ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేట్ పాఠశాలలు 292 ఉన్నాయి .గుర్తింపు లేని మరో 400 స్కూళ్లు ఉన్నాయి.ఇటీవల పుస్తకాల తనిఖీలు, స్వాధీనం వంటి చర్యలు చేపట్టినట్లు సమాచారం వచ్చినప్పటికీ, ఏ పాఠశాలలపై చర్యలు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించలేదని వారు






అంటున్నారు. తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**చదువు ఆలయమా? కమీషన్ అడ్డామా?**

ఖమ్మం జిల్లాలో ప్రీ-ప్రైమరీ నుంచి హయ్యర్ వరకు 292 ఉన్నాయి. ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి గుర్తింపు లేని మరో 400 స్కూళు ఉన్నాయి. ఖమ్మం నగరంలో 100కి పైగా అక్రమ స్కూళ్లుఉన్నాయి. ఎలా నడుస్తున్నాయి? పాఠం చెప్పే టీచర్ తక్కువ. పైసలు లెక్కించే బెంచీ ఎక్కువ."చదువు చెప్పేది టీచర్. లాభం లెక్కించేది యాజమాన్యం .

**నిబంధనలు ఏమంటున్నాయి:**కనీస గదులు ఉండాలి. టీచర్-పిల్లల నిష్పత్తి ఉండాలి. మరుగుదొడ్లు ఉండాలి. ఫైర్ సేఫ్టీ ఉండాలి.

**400 స్కూళ్ల పరిస్థితి ?**

ఇరుకు గదులు. ?5 వేల జీతం టీచర్లు. మరుగుదొడ్డి లేదు. ఎగ్జిట్ డోర్ లేదు.ఒక అగ్ని ప్రమాదం జరిగితే... 1000 మంది పిల్లలు ఎటు పరుగెడతారు..

**ఫ్రీ షో డ్రామా,డిస్కౌంట్" పేరిట టోపీ**

పుస్తకాలు సీజ్ చేస్తారు. ధర్నాలు చేస్తారు. ఫోటోలు దిగుతారు.తర్వాత ఏమవుతుంది? ఏ స్కూల్ మీద చర్య ఎన్ని పుస్తకాలు సీజ్? ఎంత మందికి నోటీసు జవాబు: "మిలియన్ డాలర్ల ప్రశ్నఅంటే ధర్నా "ప్రజలకు షో". సీజింగ్ "ఫైల్‌కు షో". దోపిడీ మాత్రం కంటిన్యూ.అయ్యా, 15% డిస్కౌంట్ ఇస్తున్నాం సార్"

**అంటారు.లెక్క:** 1500 వస్తువు గరిష్ట చిల్లర ధర ?3500 రాసి ? 15% తగ్గించి 2975 తీసుకుంటారు.లాభం: ?1475. నష్టం: తల్లిదండ్రి జేబు. జీఎస్టీ బిల్లు అడిగితే: తెల్ల కాగితం మీద చేత్తో రాసి ఇస్తారు. పన్ను ఎగ్గొట్టడం ం లెక్కల దొంగతనం = డబుల్ దోపిడీ. డిమాండ్లు

**కమీషన్ బ్యాన్:** స్కూల్ యాజమాన్యం పుస్తకాలు, యూనిఫాం, బెల్టు, షఉస్ అమ్మకూడదు. అమ్మితే లైసెన్స్ రద్దు. విద్యాశాఖ చట్టం సెక్షన్ 18 ప్రకారం చర్యలు తక్షణం. జీఎస్టీ బిల్లు తప్పనిసరి: తెల్ల కాగితం కాదు. పక్కా బిల్లు ఇవ్వాలి. ఇవ్వని ప్రతి స్కూల్, స్టాల్ మీద వాణిజ్య పన్ను శాఖ రైడ్ చేయాలి. సీజ్ చేసిన పుస్తకాల లెక్క బయటపెట్టు: డి ఈఓ , "ఏ స్కూల్‌లో ఎన్ని పుస్తకాలు సీజ్ చేశారు? ఏ స్కూల్ మీద చర్య తీసుకున్నారు?" -- ఈ లిస్టును జిల్లా వెబ్‌సైట్‌లో పెట్టాలి. దాచేది ఏముంది? దొంగలు ఉన్నారా? ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు తప్పనిసరి: పుస్తకాలకు మించి ఏ "స్పెషల్ మెటీరియల్" వద్దు. చదువు సమానం కావాలి. దోపిడీ అసమానం కాకూడదు. ప్రభుత్వ బడిని బలోపేతం చేయాలి: 400 స్కూళ్లు ఎందుకు వచ్చాయి? ప్రభుత్వ బడిలో టీచర్ లేదు. క్లాస్ రూమ్ లేదు. అందుకే. ఖమ్మం ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ క్లాస్ రూమ్, ఇంగ్లీష్ మీడియం, టీచర్ పోస్టులు భర్తీ చేయండి. ప్రైవేట్ మాఫియా ఆటోమేటిక్‌గా క్లోజ్ అవుతుంది.

3లో

## ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

**-జిల్లా కలెక్టర్ అంకిత్**




**టీ మీడియా,జూలై 3,కొత్తగూడెం:** ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు.తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థను తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని అధికారులకు, భద్రతా సిబ్బందికి సూచించారు.అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు.ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**టి మీడియా ,జూలై 3 , సత్తుపల్లి :**భావితరాల సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మొక్కలను పెద్ద ఎత్తున నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు.శుక్రవారం ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో విద్యార్థులు, యువత, ప్రజలతో జేవీఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వనమహోత్సవ సభలో నిర్వహించిన కార్యమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ప్రారంబించారు. ముందుగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం జేవీఆర్ కళాశాల నుంచి పాత సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. జానపద కళాకారుల ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ఇంత భారీ స్థాయిలో, ఉత్సాహభరితంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఉత్సాహం కలిగించిందని, ప్రజల భాగస్వామ్యం కలిగిన కార్యక్రమాన్ని చూస్తున్నానని సంతోషాన్ని వ్యక్త పరిచారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులకు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.వనమహోత్సవం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదని, అది ఒక పండుగగా, సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. దీపావళి, దసరా, సంక్రాంతి వంటి పండుగలను ఎలా ఆనందంగా జరుపుకుంటామో,

3లో




## 'పబ్లిక్ టాయిలెట్'కు పర్యవేక్షణ కరవు

**టీ మీడియా,జూలై 3,బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండలం పారిశ్రామికవాడగా ఉన్న మేజర్ పంచాయతీ సారపాకలో ఎన్నో పోరాటాల ఫలితంగా ఐటీసీ సహకారంతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్‌కు పర్యవేక్షణ కరవైంది. పబ్లిక్ టాయిలెట్‌ను అన్ని వసతులతో నిర్మించినప్పటికీ పర్యవేక్షణ లేకపోవడంతో మూత్రశాలలు కంపు కొడుతున్నాయి. ఇతర ప్రాంతాల నుండి పనులపై వచ్చిన మహిళలు పబ్లిక్ టాయిలెట్‌ను వినియోగించుకోవాలంటే కనీసం నీటి వసతి కూడా లేకపోవడం శోచనీయం. ఈ పబ్లిక్ టాయిలెట్ కు ట్యాంక్, నీటి వసతి కోసం మోటారు ఏర్పాటు చేయడంతో పాటు పర్యవేక్షణ కోసం ఒకరిని నియమించారు. కొద్ది రోజులుగా అక్కడ ఎవరూ కనిపించకపోవడంతో పబ్లిక్ టాయిలెట్ శుభ్రత చూసే వారు లేకుండా పోయారు. దీంతో పంచాయతీ అధికారుల పాలన తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సర్పంచ్, కార్యదర్శి స్పందించి పబ్లిక్ టాయిలెట్‌లో నీటి వసతి కల్పించాలని, మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా ప్రపంచ టూ వీలర్ మెకానిక్ డే

**టీ మీడియా,జూలై 3,దమ్మపేట :** తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఈరోజు ఎస్కే మస్తాన్ ఆధ్వర్యంలో ప్రపంచ టూ వీలర్ మెకానిక్ డే ను ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్ పగడాల రాంబాబు, ఆంగోతు శ్రీను మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన నిలబడుతూ వారి సాధక బాధలలో తాము కూడా తోడుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్ఐ రాజేష్ కుమార్, మాజీ సర్పంచ్ దారా యుగేందర్, యూనియన్ సభ్యులు లోకేష్, కడార్ల శ్రీనివాస చారి, రొక్కాల అనిల్ కుమార్, నందిగం పాండు, జానీ, బాజీ, నవీన్, భాను పాల్గొన్నారు.

## ఈఎంసీ సుందరీకరణకు ప్రత్యేక కార్యాచరణ

**-మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

**టీ మీడియా,జూలై 3,ఖమ్మం రూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ సుందరీకరణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 26, 27వ వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పి.అనితతో కలిసి కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణకు గాను స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తొలి విడతగా మొత్తం 32 వార్డులకు గాను 10 వార్డులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక చేసిన వార్డుల్లో సైడ్ కాలువల పూడికతీత, జంగిల్ కటింగ్, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ప్రధానంగా వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని వార్డులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మురుగునీరు నిల్వల ప్రదేశాలు, పురాతన భవనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంసీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, వార్డు కౌన్సిలర్లు కడవ నవీన్, బి.దివ్య, మహేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.వీరన్న, మున్సిపల్ సిబ్బంది కిరణ్, హుసేన్ పాల్గొన్నారు.




# 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

**-వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు**




**టి మీడియా ,జూలై 3 , కొత్తగూడెం:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 27వేల ప్రభుత్వ పాఠశాలలను,4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వరక అజిత్, బుర్ర వీరభద్రం, మంద నాగకృష్ణ, దుర్గం ప్రణయ్ డిమాండ్ చేశారు. జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ సన్నాహక సమావేశం స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని శేషగిరి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ, విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలను అమలు చేస్తున్నాయని మండిపడ్డారు.విద్యారంగానికి బడ్జెట్‌ను తగ్గించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలను నిలిపివేయాలన్నారు. ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్ అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యాహక్కును పరిరక్షించుకోవడానికి జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పిడిఎస్యూ కొత్తగూడెం పట్టణ నాయకులు హర్ష వర్ధన్, సాగర్, నవీన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ కుమార్, దిలీప్ కుమార్, విద్యాసాగర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సృజన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## లైన్‌మెన్‌లు లేరు... కారేపల్లి చీకట్లోనే

**వర్షం పడితే గంటల తరబడి కరెంట్ బంద్ -- ప్రజల సహనానికి పరీక్ష**

**టీ మీడియా,జూలై 3,సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి హెడ్‌క్వార్టర్ గ్రామపంచాయతీలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రాంతానికి తగినంత మంది లైన్‌మెన్‌లు లేకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారి గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది.చిన్నపాటి లోపాలను కూడా వెంటనే సరిచేసే పరిస్థితి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.శుక్రవారం కురిసిన వర్షంతో కూడా గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.దీంతో ఇళ్లలో చీకట్లు అలుముకోవడమే కాకుండా చిన్న వ్యాపారాలు నిలిచిపోయాయి.విద్యార్థులు చదువుకోలేక,వృద్ధులు,చిన్నారులు,రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతున్నా విద్యుత్ శాఖ మాత్రం శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.కారేపల్లి వంటి ప్రధాన కేంద్రానికి అవసరమైన స్థాయిలో లైన్‌మెన్‌లను నియమించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.ఫిర్యాదులు చేసినా సిబ్బంది కొరత అనే ఒకే సమాధానం వినిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి కారేపల్లికి తగినంత మంది లైన్‌మెన్‌లను నియమించి,వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన కందాల

**టీ మీడియా,జులై 3 ,పాలేరు:**దంపతుల దాంపత్య జీవితం నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో నిండాలని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆశీర్వదించారు. చూసి మంచి మండలం పల్లి గ్రామపంచాయతీ శివారు చింతల తండా కి చెందిన బానోతు సాగర్‌బిత్రిష దంపతుల వివాహ రిసెప్షన్ శుక్రవారం జరుగగా, ఆ కార్యక్రమం కి కందాల హాజరై నవ దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నవ దంపతులు సాగర్ త్రిష, కుటుంబ సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## నిబంధనల ఉల్లంఘనపై ఫైర్ శాఖ తనిఖీలు

**టీ మీడియా,జూలై 3సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ పరిధిలోని చంద్రలోక్ కాంప్లెక్స్ లో శుక్రవారం అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘనపై ఫైర్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలను ఉల్లంఘించిన కాంప్లెక్స్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. సికింద్రాబాద్ ఫైర్ బ్రిగేడ్ ఆధ్వర్యంలో జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీదాస్ నేతృత్వంలో అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక అధికారి ప్రభాకర్ రెడ్డి , స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శంకర్ తన సిబ్బందితోకలిసి తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా భవనంలో అగ్నిమాపక భద్రతకు సంబంధించిన కనీస నిబంధనలు కూడా పాటించడం లేదని గుర్తించారు. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని, భవనం నుంచి పెచ్చులు ఊడిపడుతున్న పరిస్థితి ఉందని అధికారులు తెలిపారు. ఈ అంశాన్ని జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. భవనంలోని విద్యుత్ వైరింగ్ పూర్తిగా పాతబడిపోయి ప్రమాదకర స్థితిలో ఉందని తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సురక్షితంగా బయటకు రావడానికి అవసరమైన వెడల్పు మెట్లు లేవని, భవనం చుట్టూ అవసరమైన సెట్‌బ్యాక్ స్థలం లేదని వెల్లడించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా భవన నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు వివరించారు.

## ఆలయంలో చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితుల అరెస్టు

**టీ మీడియా,జూలై 3,బాసర** :ఆలయం దొంగల అరెస్టు ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారి వెండి కిరీటం, పట్టీలు దొంగిలించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. పోలీసులు నిఘా పెంచి దర్యాప్తు వేగవంతం చేయడంతో నిందితులు చిక్కారు. ఎట్టకేలకు దొంగలను గుర్తించి కటకటాల్లోకి పంపడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

**ఆలయంలో చోరీ ఎలా జరిగింది**

గత నెల 22న దొంగలు ఆలయంలోకి ప్రవేశించి వెండి వస్తువులను అపహరించారు. గుంటూరు జిల్లాకు చెందిన పల్లాపు ఎడకొండ, నిజామాబాద్ జిల్లాకు చెందిన కిరణ్, మహారాష్ట్ర వ్యక్తి ఆనంద్ కలిసి ఈ ప్లాన్ అమలు చేశారు. వీరు అంతకుముందు పలు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారు. మరో కేసు కోసం నిజామాబాద్ వచ్చిన సమయంలోనే బాసరను లక్ష్యంగా చేసుకున్నారు.

**పోలీసుల చాకచక్యం**

దొంగిలించిన వెండి కిరీటాన్ని విక్రయించేందుకు నాందేడ్ వెళ్లాలని నిందితులు నిర్ణయించుకున్నారు. బాసర రైల్వే స్టేషన్ వద్ద వీరు ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. అనుమానితులను తనిఖీ చేయగా అసలు విషయం బయటపడింది. వెంటనే ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.



## అరుణోదయ నాగన్నకు ప్రజానాట్యమండలి జోహార్లు

**టీ మీడియా,జూలై 3,సింగరేణి(కారేపల్లి):**విప్లవ గీతాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన ప్రముఖ ప్రజాగాయకుడు అరుణోదయ నాగన్న మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ప్రజానాట్యమండలి (పీఎన్ఎం)నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే. నరేంద్ర,జిల్లా కమిటీ సభ్యులు కరకపల్లి రాయమల్లు,రాచర్ల రణధీర్,పాయం వెంకన్న,బచ్చుల వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తన గళాన్ని నిరంతరం వినిపిస్తూ,విప్లవ భావజాలాన్ని పాటల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లిన అరుణోదయ నాగన్న సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.మతోన్మాదం,సామ్రాజ్యవాద భావజాలం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో నాగన్న వంటి ప్రజా కళాకారులు లేకపోవడం ప్రజా చైతన్యానికి పెద్ద లోటని అన్నారు.ప్రజా ఉద్యమాలకు,సాంస్కృతిక రంగానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు.ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ,వైరా డివిజన్ కమిటీ,కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అరుణోదయ నాగన్నకు విప్లవ జోహార్లు అర్పిస్తూ,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**టీ మీడియా,జూలై03,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలం రేగులగూడెం ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ కుమార్తె శిరీష--నరేందర్ వివాహ వేడుక శుక్రవారం రేగులగూడెంలో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్థానిక నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఎమ్మెల్యే, ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్ఏలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి,ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,డీసీసీ కార్యదర్శి బానోత్ రాంమూర్తి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,అడ్డగోడ ఐలయ్య,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య రంజీత్ కుమార్,సర్పంచులు ఈసం మోతీరస్వామి,మేదరి వీరప్రతాప్ (టోనీ),బానోత్ హీరాలాల్,పూసం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్‌ల సంక్షేమానికి

## ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

### కారేపల్లిలో ఘనంగా మెకానిక్ డే

**టీ మీడియా,జులై03,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లో శుక్రవారం మెకానిక్ డేను ద్విచక్ర వాహన మెకానిక్‌లు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని టూవీలర్ మెకానిక్‌లు ఐక్యంగా కలిసి మెకానిక్ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ద్విచక్ర వాహన సృష్టికర్త,జర్మనీకి చెందిన ఇంజనీర్ గాట్లీబ్ డైమ్లర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు సిహెచ్.రాంబాబు,పోతు శ్రీరాములు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మెకానిక్‌ల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మెకానిక్‌లకు బీమా సౌకర్యం,ఆరోగ్య భద్రతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక కోటా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే మెకానిక్ వృత్తికి తగిన గుర్తింపు,సామాజిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మెకానిక్‌లు షఫీ,రవి,రఘు తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్న ఇక లేరు

### అనారోగ్యంతో బాధపడుతూ మృతి



**టి మీడియా ,జూలై 3 ,ఖమ్మం:** అరుణోదయ నాగన్న ఇక లేరు అంటే విప్లవోద్యమం, విప్లవ సాంస్కృతికోద్యమం నమ్మలేకుండా పోతుంది. ప్రజాకళాయోదుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పరకాలనాగయ్య (నాగన్న) (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం స్పర్శ ఆసుపత్రిలో కన్ను మూశారు. ఆయనకు బార్య, కుమారుడు ఉన్నారు. ఆయన కుటుంబం మొత్తం విప్లవోద్యమం, కళారంగంకు అంకితం అయ్యింది. ఆయన ఏబై ఏళ్ళ పాటు విప్లవ కళారంగంకు సేవలు అందించారు. అరుణోదయ సాంస్కృతిక సంస్థ ఏర్పాటులోనూ, విస్తృతి పరచడంలో చాలా కీలకం అయిన పాత్ర నిర్వహించారు. ముఖ్యంగా విప్లవ గేయాలు, బుర్రకథలు, సాంస్కృతిక ప్రదర్శనలకు బాధ్యత వహించడమే కాక, ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలను పాటలుగా రాసి స్వయంగా పాడారు. ఆయన ఖమ్మం జిల్లా తిర్మలాయ పాలెం మండలం రాజారం గ్రామంలో జన్మించారు. పేద గీత కార్మిక కుటుంబంలో జన్మించి గోదావరిలోయ ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారు. గిరిజనులపోడు భూముల సమస్య, యుగానిక ఆకు పోరాటం, సారా వ్యతిరేక పోరాటంతోపాటు తెలంగాణా ఉద్యమంలో ధూంధాంలలో పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడంలో తోడ్పడ్డారు. రైతుకూలీ, కార్మికుల ఉద్యమాలతో మమేకం అయిపోరాడారు. అరుణోదయ సాంస్కృతిక సంస్థ సారదిగా వందలాది కళాకారులకు డప్పు నృత్యం, పాటలు శిక్షణ శిబిరాలు, నృత్యరూపకం అనేకం ఆయన నిర్వహించారు.ఎమర్జెన్సీ సమయంలో మధ్యషేదాన్ని ధిక్కరించి విప్లవ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనేకసార్లు అరెస్టు చేయబడి చిత్రహింసలు, నిర్భందాలు చవిచూశారు.కుటుంబం మొత్తాన్ని విప్లవ కళారంగంకు అంకితం చేసిన త్యాగశీలి. ఆయనకు సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ పార్టీ వినమ్రమైన నివాళి అర్పిస్తుంది. ఆయన మృత దేహాన్ని సందర్శకుల కోసం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం వరకు ఉంచారు. ఆ తర్వాత అక్కడనుండి సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ కార్యాలయానికి తీసుకువచ్చి ఉంచారు. సాయంత్రం వరకు ఉంచారు. ఆ తర్వాత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయానికి తీసుకొచ్చి సందర్శనార్థం ఉంచారు. శనివారం రోజు ఆయన భౌతిక కాయాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగిస్తారు. సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీజిల్లాకార్యదర్శి బండారి ఐలయ్య, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి.మధు, విప్లవ కుమార్, రాష్ట్ర న్యూడెమోక్రసీ కార్యదర్శి పోటు సూర్యం, సిపిఐ యంయల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,గుర్రం అచ్చయ్య,ఆవుల వెంకటేశ్వర్లు,ఆవులు అశోక్, పుల్లయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాలమహానాడు గుంతేటి వీరభద్రం, సామాజిక కార్యకర్తలు స్పర్శ భాస్కర్, దేవి రెడ్డి విజయ్, రచయిత, కవి జర్నలిస్టు లు ఎన్.తిర్మల్, కట్టెకోల చిన నరసయ్య, జర్నలిస్ట్ సంఘం నేతలు జోహార్లు అర్పించారు.



## దళితుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలి

### డబ్బులు కాజేసిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలి

### -నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

**టిమీడియా,జులై3,కురవి:**మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో దళితులైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తి చేయాలని లబ్ధిదారులకు న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు .అయ్యగారి పల్లి గ్రామంలో దళితుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన సిపిఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వశీలో అయ్యగారి పెల్లి గ్రామలో 30 మంది దళితులకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరి చేశారు కానీ వాటి నిర్మా ణం పై ఎలాంటి శ్రద్ధ వహించకపోవడం, ప్రతి లబ్ధిదారుల నుండి లక్ష 30 వేల రూపాయలను కాంట్రాక్టర్ ఇప్పించి ఆ ప్రభుత్వ ఆయాములోనే నాలుగేళ్లు పూర్తయిన స్లాబ్ మాత్రమే వేసి వదిలివేయగా లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుత కొంతమంది లబ్ధిదారులు వారి సొంత డబ్బులతో కొంత నిర్మాణం చేపట్టారు మిగతా లబ్ధిదారులు ఆరేళ్లుగా అనేక ఇబ్బందులు పడుతున్న అప్పటి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి ఎత్తినట్టుగా వ్యవహరించగా ఈ ప్రభుత్వ ఆయాలో కొంత నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్ వాటిని కాజేసి కట్టుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు, బిల్లులు రావడం లేదని దళితులను మోసం చేస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకొని, కాజేసిన డబ్బులను తిరిగి లబ్ధిదారులకు ఇప్పించే విధంగా, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించి దళితులను జిల్లా కలెక్టర్ గారు ఆదు కోవాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బొల్లు వెంకన్న, గజ్జి చంద్రయ్య, కందుల యాకయ్య, జిన్నే సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వండి

### ఐటీ డిఏ పిఓ కు పాయం వెంకయ్య లేఖ

**టీ మీడియా, జూలై3, చింతూరు:**చింతూరు లో గిరిజన స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య ఒక లేఖను ఐటీడీఏ పీవో కు శుక్రవారం అందజేశారు. ఆ లేఖలో భారత స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధుడు భిర్సాముండా విగ్రహాన్ని ఇటీవలే భారత పార్లమెంటు ఆవరణలో ఆవిష్కరించి ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 14న నెల రోజులపాటు ఆయన మృతికి గుర్తుగా ప్రభుత్వం గిరిజన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు . అటువంటి గొప్ప మహనీయుని విగ్రహాన్ని ఈమధ్యనే పాడేరులో కేంద్ర మంత్రివర్యులు ద్వారా విగ్రహావిష్కరణ చేశారని . అందులో భాగంగా చింతూరు మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భిర్సాముండా విగ్రహాన్ని ఏర్పాటుకు నిర్ణయించామన్నారు . బిర్స ముండా విగ్రహాన్ని ఐటీడీఏ ముందు ప్రధాన రహదారి పక్కన, లేక ఎర్రంపేటలోని ఎస్టీ బాలికల సంక్షేమ కార్యాలయం ముందుగానీ ఏర్పాటు చేయుటకు తగిన సంపూర్ణ సహకారాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చింతూరు మండలం మాజీ అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి ( చిట్టిబాబు )ఉయిక రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా పండుగలా నిర్వహించా లని పిలుపునిచ్చారు. చరిత్రలో చక్రవర్తి అశోకుడు ఒక వృద్ధుడు మొక్కలు నాటుతున్న దృశ్యాన్ని చూసి, తన కోసం కాకుండా భావితరాల కోసం మొక్కలు నాటుతున్నానన్న ఆ వృద్ధుడి మాటలతో స్ఫూర్తి పొంది తన రాజ్యం అంతటా రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది కోట్లాది మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూలి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడమూ అంతే ముఖ్యమని అన్నారు. వనమహోత్సవం ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, భావితరాల భవిష్యత్తును కాపాడే సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ భాద్యులు మట్టా దయనంద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.